ప్రజాశక్తి
ఆదివారం 14 జనవరి 2024
8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

నగరానికి సంక్రాంతి శోభ

◆ షాపింగ్ మాల్స్, వస్త్ర దుకాణాలు కిటకిట ◆ రూ.300 కోట్ల వ్యాపారానికి ఆస్కారం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

విశాఖ నగరం సంక్రాంతి శోభను సంతరించుకుంది. అన్ని ప్రాంతాలూ శనివారం జనంతో కిటకిటలాడాయి. హోటళ్లు, షాపింగ్ మాల్స్, కైలాసగిరి, ఆర్కే బీచ్.. ఇలా ఎక్కడ చూసినా జనమే జనం. కొత్త సంవత్సరం ఆరంభంతో మొదలైన సందడి సంక్రాంతి సమీపిస్తున్న తరుణంలో మరింత ఆనందంగా మారింది. నగర వీధులన్నీ క్రయ విక్రయాలతో హడావుడిగా కనిపించాయి. వస్త్ర, ఎలక్ట్రానిక్ వస్తువుల వ్యాపారాలు ఉత్సాహంగా సాగాయి. వ్యాపారుల్లో ఆనందం కనిపించింది.

ఆఫర్ల వర్షం

నగరంలో దుకాణాలన్నింటినీ విద్యుత్ దీపాలతో వినియోగదారులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. జగదాంబ జంక్షన్‌లో కాలు కదపడం కష్టంగా మారింది. అదే విధంగా డాబాగార్డెన్స్, ద్వారకానగర్, రామాటాకీస్, గాజువాక, గోపాలపట్నం ప్రాంతాల్లో అధిక కోలాహలం కానవచ్చింది. వినియోగదారులను ఆకట్టుకునేందుకు దుకాణదారులు ఆకర్షణీయ రాయితీలను ప్రవేశ పెట్టారు. లక్కీడ్రాలు, భారీ డిస్కౌంట్లు, ఉచిత బహుమతులు అందించారు. దీంతో నగరంలోని జగదాంబ, డాబాగార్డెన్స్, ద్వారకానగర్, ఆశీలుమెట్ట, సంపత్ వినాయక ఆలయ రహదారి, విఐపి రోడ్డు, డైమండ్ పార్కు జంక్షన్, రైల్వే న్యూకాలనీ, అక్కయ్యపాలెం, పూర్ణామార్కెట్, ఎంవిపి కాలనీ, గాజువాక, గోపాలపట్నం తదితర ప్రాంతాల్లో రోడ్లు వివిధ వస్తువుల వ్యాపారాలతో విపరీతమైన రద్దీగా కనిపించాయి. అతివల మనస్సును ఇట్టే దోచుకునే వస్తువులను హాట్ కేకుల్లా అమ్ముకునేందుకు వ్యాపారులు వినూత్న రీతిలో ప్రచారం చేయడం కనిపించింది. నగర వాసులకు ప్రస్తుత ఫ్యాషన్ ప్రపంచంలో కొత్త మోడళ్లకు కొదవలేదనే చెప్పాలి. ప్రముఖ వస్త్ర దుకాణాలైన మిగతా 2లో..

కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న జగదాంబలోని ఓ షాపింగ్ మాల్

విశాఖలో భోగి మంటలో జిఒ ప్రతులను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలు

భోగి మంటల్లో జిఒ 2 ప్రతులు

కొనసాగిన అంగన్‌వాడీల నిరసనలు

అంగన్‌వాడీల పోరాటం ఉవ్వెత్తున సాగుతోంది. శనివారం సమ్మె శిబిరాల వద్ద జిఒ 2 ప్రతులను దగ్ధం చేశారు. ఎస్మాకు భయపడేది లేదని తేల్చిచెప్పారు. వేతనం పెంచే వరకూ సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని అన్ని చోట్లా పండగ మూడు రోజులూ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.

(వార్తలు 8లో..)

'ఉక్కు' ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గాలి

▶ వార్త 8లో..

మునిగిపోతున్న నావ వైసిపి : గంటా

▶ వార్త మెయిన్‌లో..

త్వరలో డిఎస్‌సి నోటిఫికేషన్ : మంత్రి బొత్స

▶ వార్త మెయిన్‌లో..

15న విశాఖకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఈ నెల 15న పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ విశాఖపట్నం రానుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రమేష్ బిధూరి ఛైర్మన్‌గా వ్యవహరించనున్న ఈ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తరపున 21 మంది లోక్‌సభ సభ్యులు, 10 మంది రాజ్యసభ సభ్యులు జిల్లాలో పర్యటించనున్నట్లు వెల్లడించారు. 16, 17వ తేదీల్లో పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులు, ఇంజినీరింగ్ ఇండియా లిమిటెడ్ ప్రతినిధులతో కమిటీ సభ్యులు సమావేశమై సంబంధిత అంశాలపై సమీక్షించనున్నట్లు తెలిపారు. సంబంధిత ఏర్పాట్లు చేయాల్సిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఈ మేరకు ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేశారు.

దళారులను నమ్మి మోసపోకండి : మేయర్

▶ వార్త 2లో..

బండెనక బండి కట్టి..

సంక్రాంతికి విశాఖ నుంచి సొంత ఊళ్లకు ప్రజలు భారీ సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం నగరంలో ట్రాఫిక్ రద్దీ నెలకొంది. గాజువాక, హనుమంతువాక కూడళ్లలో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు బారులుతీరి కనిపించాయి.

అంగన్‌వాడీల జీతాలు పెంచండి : సిఐటియు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : అంగన్‌వాడీలకు జీతాలు పెంచే వరకూ ఎన్ని రోజులైనా పోరాడతామని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. 33 రోజుల నుంచి ఎంతో ఐక్యంగా, పట్టుదలగా అంగన్‌వాడీలు వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని పోరాడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించకుండా బెదిరింపు చర్యలకు దిగుతోందన్నారు. ఉద్యోగాల నుండి తొలగిస్తామని నోటీసులు జారీ చేయడాన్ని వెంటనే మానుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం 4 గంటల పాటు సుదీర్ఘంగా జరిగిన చర్చల్లో ప్రభుత్వం 'జీతాలు పెంచం' అని చెప్పడం సమంజసం కాదన్నారు. ఒక పక్క మహిళా సాధికారతే మా ధ్యేయమని చెబుతున్న ప్రభుత్వం మహిళల పట్ల ఈ రకంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు.

మొదటి పేజీ తరువాయి..

పోలీస్ బ్యారెక్స్ వద్ద దుస్తులు కొనుగోలు చేస్తున్న ప్రజలు

నగరానికి సంక్రాంతి శోభ

సిఎంఆర్, సిఎంఆర్ సెంట్రల్, వైజాగ్ సెంట్రల్, ఎస్ఆర్ షాపింగ్ మాల్, ఆర్ఎస్ షాపింగ్ మాల్, కంకటాల, కళామందిర్, పాంటలూన్స్, ఎంఎఫ్ షాపింగ్ మాల్, లక్కీ, ఆర్కే షాపింగ్ మాల్, ఎఎస్ఆర్, కళాంజలి, సుమంగళి, బాబా బజార్, తుమ్మిడి బ్రదర్స్, చందన, నీరూస్, కెఎల్ఎం ఫ్యాషన్ మాల్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ట్విల్స్, కంచి కామాక్షి, కళాంజలి, కళానికేతన్, ఉమెన్స్ వరల్డ్ తదితర దుకాణాలు ఆకట్టుకునే వస్త్రాలతో 15 రోజులు ముందు నుంచే డిస్కౌంట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వాటి వద్ద శనివారం భారీ సంఖ్యలో కొనుగోలుదారులు కనిపించారు.

వస్త్ర వ్యాపారానిదే సింహభాగం

సంక్రాంతి పర్వదినం అందరికీ కన్నుల పండగ. అన్ని వయసుల వారూ కొత్త దుస్తుల్లో ఆ రోజు మెరిసి పోతుంటారు. అందుకే సంక్రాంతి మార్కెట్‌లో వస్త్ర వ్యాపారానిదే సింహభాగం. ఈ ఏడాది ఇప్పటి వరకు వస్త్ర వ్యాపారం రూ.250 కోట్లు దాటిపోయిందని అంచనా. నగరంలో అనుమతి పొందిన షాపింగ్ మాల్స్, పెద్ద పెద్ద వస్త్ర దుకాణాలు సుమారు వంద వరకు ఉండగా, మధ్య, చిన్నస్థాయి దుకాణాలు మరో 900 వరకు ఉన్నాయి. వీటన్నిటిలో సాధారణ రోజుల్లో సగటున రూ.4 కోట్ల వ్యాపారం జరుగుతుంది. సంక్రాంతి మూడు రోజుల్లోనే సుమారు రూ.200 కోట్ల మేర వ్యాపారం ఉంటుందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. సూరత్, ముంబయి, కొల్‌కతా, బెంగళూరు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఈ పెద్ద పండగకు స్టాక్ తీసుకువచ్చారు. సంక్రాంతి ముగిసే నాటికి వస్త్ర వ్యాపారం మొత్తం రూ.300 కోట్లు చేరుతుందని అంచనా. పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్‌తో పాటు ఫుట్‌పాత్ వస్త్రాల వ్యాపారాలు కూడా జోరుగా సాగాయి.

నిరుద్యోగులూ.. దళారులను నమ్మి మోసపోకండి : మేయర్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ప్రజారోగ్య విభాగంలో శానిటరీ సూపర్‌వైజర్ ఉద్యోగాల భర్తీ పేరిట కొంతమంది దళారులు వసూళ్లకు పాల్పడుతున్నారని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. వారి ఉచ్చులో నిరుద్యోగ యువత పడొద్దని హెచ్చరించారు. జివిఎంసి ప్రజారోగ్య విభాగంలో ఎటువంటి సూపర్‌వైజర్ పోస్టులనూ భర్తీ చేయడం లేదని ఆమె పేర్కొన్నారు. దళారులను నమ్మి నిరుద్యోగులు మోసపోవద్దని, ఉద్యోగాల కోసం డబ్బులు ఎవరికీ చెల్లించరాదని తెలిపారు. అసత్య ప్రచారాలను నమ్మొద్దని పేర్కొన్నారు.

టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజినీర్స్ ప్రోగ్రామ్ ప్రారంభం

ఎంవిపి.కాలనీ : గ్లోబల్ ఎడ్‌టెక్ కంపెనీ, ట్రాన్స్‌ఫర్మేషనల్ డీప్‌టెక్ ప్రోగ్రామ్‌లను అందించడంలో మార్కెట్ లీడర్‌గా ఉన్న టాలెంట్ స్ప్రింట్ నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇస్తూ ఉంది. ఈ క్రమంలో టాలెంట్ స్ప్రింట్ మహిళా ఇంజినీర్స్ ప్రోగ్రామ్‌లోని ఆరో ఎడిషన్‌ను ప్రారంభించింది. దీనిలో భాగంగా విశాఖలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టాలెంట్ స్ప్రింట్ వ్యవస్థాపక సిఇఒ, ఎమ్‌డి డాక్టర్ శాంతను పాల్ మాట్లాడారు. దేశవ్యాప్తంగా వివిధ సామాజిక, ఆర్థిక నేపథ్యాలుగల మొదటి సంవత్సరం మహిళా ఇంజినీరింగ్ విద్యార్థులకు 200 సీట్లను అందిస్తున్నట్టు తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో చేరే విద్యార్థులకు వంద శాతం స్కాలర్‌షిప్ కలదన్నారు. నగదు స్కాలర్‌షిప్ సదుపాయం కూడా ఉందని తెలిపారు. వివరాలకు 99639 80259, 9959154371 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

18న 'ఎదురులేని మనిషి' ఆడియో విడుదల

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఈ నెల 18న మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎదురు లేని మనిషి ఆడియో సీడీని ఆవిష్కరిస్తామని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ తెలిపారు. శనివారం విశాఖ ఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ఎదురులేని మనిషి ఆడియో పోస్టర్‌ను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ వైఎస్.జగన్మోహన్ రెడ్డి సాగిస్తున్న ప్రజా కంటక పాలనను కళ్లకు కట్టే విధంగా ఇప్పటి వరకూ తాము ఏడు పాటలను విడుదల చేశామన్నారు.

అవి మంచి జనాధరణ పొందాయని, ఇప్పుడు 'ఎదురులేని మనిషి' టైటిల్‌తో ఎనిమిదో పాటను విడుదల చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు పాల్గొన్నారు.

తుర్పు నావికా దళాన్ని సందర్శించిన ట్రైనీ ఐఎఎస్‌లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 19 మందితో కూడిన ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం తూర్పు నౌకాదళ కమాండ్‌ను సందర్శించింది. వారికి హెచ్‌క్యుఇఎన్‌సి స్టాఫ్ ఆఫీసర్, సిఎస్ఒ (ఆపరేషన్స్) సిఎమ్‌డి శంతను ఝా భారత్‌లో సముద్ర సంబంధాలను వివరించారు అనంతరం ట్రైనీ అధికారులు ఇండియన్ నేవీ ఎయిర్ స్టేషన్, ఐఎన్ఎస్ డేగాలో పర్యటించారు

12 మందికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చిన అభ్యర్థనల మేరకు దక్షిణ నియోజకవర్గంలో 12 మందికి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5 వేలు చొప్పున శనివారం వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. మందుల ఖర్చులు, పెద్దకర్మ వగైరా వాటికి ఈ సొమ్మును అందించారు. ప్రయోజనం పొందిన వారిలో 33వ వార్డు అల్లిపురానికి చెందిన అలజంగి నరసింగరావు, 34వ వార్డుకు చెందిన వడిసల నూకరాజు, పొన్నాడ వంశీకృష్ణ, 35వ వార్డుకు చెందిన మీదతాడ లక్ష్మి, వంకాల సీతమ్మ, 30వ వార్డుకు చెందిన లోపేటి బాల శేఖర్ సాయం పొందిన వారిలో ఉన్నారు.

మహారాజశ్రీ అనకాపల్లి ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.5/2023

బిట్వీన్:
కరణం సూర్యనారాయణ ...పిటిషనరు
అండ్:
నిల్ ...రెస్పాండెంట్

పబ్లిక్ నోటీసు

పై నెంబర్ పిటిషన్‌లో తాటిపాకల (లేటు) అప్పారావు / (లేటు) కొండయ్య గారు రిజిస్టర్ వీలునామా తేది 27-3-2018 ప్రకారం తన యావత్ చర స్థిరాస్తులను తన తదనంతరం యిందు పిటిషనరు (కరణం సూర్యనారాయణ) కు చెందునట్లుగా వ్రాయించియున్నారు. ఆ ప్రకారము అతని పేరున వ్రాయించబడి ఉన్న తేది 20-6-2018న రూ.7,00,000-00 లకు పొన్నంగి హనుమాన్ గిరిధర్ S/o రామకృష్ణా రావు వ్రాసి ఇచ్చిన ప్రామిసరీ నోటు అసలు వృద్ధులు యిందు పిటిషనరుకు చెందగలవని పై పిటిషన్ దాఖలు చేసి యున్నారు. ఇందుపై ఎవరికైనా ఎట్టి అబ్యంతరాలు వున్నా ఎడల **29-1-2024 న ఉదయం 10.30 గంటలకు** పై కోర్టులో హాజరై తమ అభ్యంతరములు తెలియపర్చవలెను, లేని యెడల శ్రీ కోర్టు వారు తగు విదముగా నిర్ణయించగలరు .

బై ఆర్డర్
గుబ్బల పరదేశి
అడ్వకేట్, అనకాపల్లి

MISSING

Original Document No. 1085/86 of Flat 34, Mayuri Apartments, Begumpet, Secunderabad Belonging to P.Indira, is Lost Near MVP Colony, Vizag. **Finder Please Contact The Ph 9866134488.**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A. 248/2019 IN E.P.63/2003 IN O.S.55/1985

Between:
M.Eswara Bai and others ... Petitioners / Decree Holders
And:
Chukkaka Appa Rao and others ... Respondents/Judgment Debtors
To:

NOTICE

R-02: Pillala Narasinga Rao, S/o. late. Chinna, Age 58 years, Hindu, Attender, Andhra University, residing at Sivajipalem, Visakhapatnam
R-04: Pillala Chinna Rao, S/o. late. Chinna, Age 48 years, Hindu, Mess Boy, 6th Block, Engineering Hostels, Andhra University, Engineering College, Waltair, residing at Sivajipalem, Visakhapatnam.
R-06: Pillala Raju, S/o. Late Chinna, Hindu, Age 43 years, Hindu, working as Washerman, Andhra University, residing at Sivajipalem, Visakhpatnam.
R-07: Palikala Sundar Rama Reddy, S/o. late Satya Reddy, Age 55 years, Hindu, Landlord, residing at D.No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-08: Palikala Ramana Reddy, S/o. late. Satya Reddy, Age 55 years, Hindu, Landlord, residing at D.No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-09: Palikala Venkata Ramana Reddy, S/o. Atchuta Rama Reddy, Hindu, Age 51 years, Hindu, Landlord, residing at D. No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-10: Palikala Gandhi, S/o. late. Atchuta Rama Reddy, Age 43 years, Hindu, residing at Allipuram, Visakhapatnam.
R-11: Palikala Krishna Reddy, S/o. Gurumurthy Reddy, Age 68 years, residing at Allipuram, Visakhapatnam.
R-12: Nukala Satya Suryanarayana, S/o. Lakshmana Sastry, Hindu, Age 48 years, non job, Sivajipalem, Visakhapatnam.
R-13. Pyla Appa Rao, S/o. late. Gavarayya, Age 53 years, Hindu, Employee, D.No.9/1, Pitapuram Colony, Visakhapatnam.
R-14: Molimala Appa Rao, S/o. Appala Naldu, Age 25 years, Hindu, Mess Boy, Ladies Hostel, Visakhapatnam.
R-15: Medisetti Ramana, S/o. Narasimham, Age 38 years, Hindu, Mess Boy, Science Hostel, Andhra University, Visakhapatnam.
R-16: Yatha Pydamma, Husband's not known, Age 58 years, Hindu, Rice Business, by the side of CBCID office, Waltair, Visakhapatnam.
R-17: Chandaki Sanyasi, S/o. Sanyasi, Age 78 years, retired University Employee, Sivajipalem, Visakhapatnam.
R-18: Korukonda Somunaldu, S/o. Atchanna, Age 30 years, Hindu, Mess Boy, Research Scalars Hostel, Andhra University, Visakhapatnam.
R-19: Pillala Raju, S/o. Appa Rao, 38 years, Hindu, Pitanidibba, Visakhapatnam.
R-20: P.Kondamma @ Ammaji, W/o. late. Babji, Age 32 years, Hindu, residing at Visakhapatnam.
R-21: Pillala Devi, D/o. late. Babji, Hindu, Age 32 years, residing at Visakhapatnam
R-22: Pillala Prasad, S/o. late Babji, Hindu, Age 30 years, residing at Sivajipalem, Visakhapatnam.
R-23: P.Padma, D/o. late Babji, Age 28 years, Hindu, residing at Sivajipalem, Visakhapatnam.

Whereas the above named petitioner-decree holder has instituted the above E.A. to set a side the default order under Order-21 Rule-106 R/W Sec-141 & 151 of C.P.C. for delivery of "A" schedule property mentioned in the execution petition. The said I.A. stands posted to **21-11-2023** in the above named Court.

You are hereby called upon to appear in the above named Court in person or by a pleader on **31-01-2024 at 10-30 A.M** to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

DATE OF HG: 31-01-2024

PPS ASSOCIATES
Y.SUJATHA
P.MURALI GOPAL Advocates
D. No.49-19-20, Lalithanagar
Visakhapatnam-530016
Mobile No. 9701862649/9848320248

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A. 249/2019 IN E.A. 329/2009 IN E.P.63/2003 IN O.S.55/1985

Between:
M.Eswara Bai and others ... Petitioners / Decree Holders
And:
Chukkaka Appa Rao and others ... Respondents/Judgment Debtors
To:

NOTICE

R-02: Pillala Narasinga Rao, S/o. late. Chinna, Age 58 years, Hindu, Attender, Andhra University, residing at Sivajipalem, Visakhapatnam
R-04: Pillala Chinna Rao, S/o. late. Chinna, Age 48 years, Hindu, Mess Boy, 6th Block, Engineering Hostels, Andhra University, Engineering College, Waltair, residing at Sivajipalem, Visakhapatnam.
R-06: Pillala Raju, S/o. Late Chinna, Hindu, Age 43 years, Hindu, working as Washerman, Andhra University, residing at Sivajipalem, Visakhpatnam.
R-07: Palikala Sundar Rama Reddy, S/o. late Satya Reddy, Age 55 years, Hindu, Landlord, residing at D.No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-08: Palikala Ramana Reddy, S/o. late. Satya Reddy, Age 55 years, Hindu, Landlord, residing at D.No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-09: Palikala Venkata Ramana Reddy, S/o. Atchuta Rama Reddy, Hindu, Age 51 years, Hindu, Landlord, residing at D. No.33-12-60, Allipuram, Visakhapatnam.
R-10: Palikala Gandhi, S/o. late. Atchuta Rama Reddy, Age 43 years, Hindu, residing at Allipuram, Visakhapatnam.
R-11: Palikala Krishna Reddy, S/o. Gurumurthy Reddy, Age 68 years, residing at Allipuram, Visakhapatnam.
R-12: Nukala Satya Suryanarayana, S/o. Lakshmana Sastry, Hindu, Age 48 years, non job, Sivajipalem, Visakhapatnam.
R-13. Pyla Appa Rao, S/o. late. Gavarayya, Age 53 years, Hindu, Employee, D.No.9/1, Pitapuram Colony, Visakhapatnam.
R-14: Molimala Appa Rao, S/o. Appala Naldu, Age 25 years, Hindu, Mess Boy, Ladies Hostel, Visakhapatnam.
R-15: Medisetti Ramana, S/o. Narasimham, Age 38 years, Hindu, Mess Boy, Science Hostel, Andhra University, Visakhapatnam.
R-16: Yatha Pydamma, Husband's not known, Age 58 years, Hindu, Rice Business, by the side of CBCID office, Waltair, Visakhapatnam.
R-17: Chandaki Sanyasi, S/o. Sanyasi, Age 78 years, retired University Employee, Sivajipalem, Visakhapatnam.
R-18: Korukonda Somunaldu, S/o. Atchanna, Age 30 years, Hindu, Mess Boy, Research Scalars Hostel, Andhra University, Visakhapatnam.
R-19: Pillala Raju, S/o. Appa Rao, 38 years, Hindu, Pitanidibba, Visakhapatnam.
R-20: P.Kondamma @ Ammaji, W/o. late. Babji, Age 32 years, Hindu, residing at Visakhapatnam.
R-21: Pillala Devi, D/o. late. Babji, Hindu, Age 32 years, residing at Visakhapatnam
R-22: Pillala Prasad, S/o. late Babji, Hindu, Age 30 years, residing at Sivajipalem, Visakhapatnam.
R-23: P.Padma, D/o. late Babji, Age 28 years, Hindu, residing at Sivajipalem, Visakhapatnam.

Whereas the above named petitioner-decree holder has instituted the above E.A. to condone delay to set aside the default order under Section-5 of the Limitation Act for delivery of "A" schedule property mentioned in the execution petition. The said I.A. stands posted to 21-11-2023 in the above named Court.

You are hereby called upon to appear in the above named Court in person or by a pleader on 31-01-2024 at 10-30 A.M to answer the same failing which the matter will be decided in your absence and disposed of exparte.

DATE OF HG: 31-01-2024

PPS ASSOCIATES
Y.SUJATHA
P.MURALI GOPAL Advocates
D. No.49-19-20, Lalithanagar
Visakhapatnam-530016
Mobile No. 9701862649/9848320248

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT : GAJUWAKA
O.S.416/2019

Between:
CANARA BANK, Kurmannapalem Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
Sri Tetala Kempu Mohana Reddy & another ...Defendants

SUMMONS

To,
D-1: Sri Tetala Kempu Mohana Reddy, S/o. T. Suryanarayana Reddy, R/at Flat No.309, Sri Dharani Residency, Desapatruniplem, Parawada, Anakapalli District.
D-2: Smt. Jasthi Padma Latha, W/o. Sri Jasthi Bhagath Singh, R/at Flat No.FF-3, Kameswari Enclave, Railway New Colony, Visakhapatnam-530016.

Take notice that, the above-named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **02-02-2024** at **10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.262/2022

Between:
CANARA BANK, Kurmannapalem Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
M/s. Akshaya Swagruha Foods, Rep. by its Prop: Sri Ganta Vykunta Rao & another ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Akshaya Swagruha Foods, Rep. by its Prop: Sri Ganta Vykunta Rao, S/o.Satyanarayana, D.No.31-27-61/3, Opp : Annapurna Theatre, Duvvada Station Road, Visakhapatnam-530046.
D-2: Sri Ganta Vykunta Rao, S/o. Satyanarayana, D.No.24-80-45, Opp. Sanath Nagar, Gajuwaka, Visakhapatnam-530026.

Take notice that, the above-named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **02-02-2024** at **10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT : GAJUWAKA
O.S.151/2019

Between:
CANARA BANK, Kurmannapalem Branch, Visakhapatnam, Rep. by its Branch Manager ...Plaintiff
And
Sri Tasubilli Venkateswara Rao ...Defendant

SUMMONS

To, **The Defendant**:
Sri Tasubilli Venkateswara Rao, S/o. T. Samba Murthy, R/at D.No.27-8-302/6, Sri Ram Nagar, Sai Nagar, Gajuwaka, Visakhapatnam-530026.

Take notice that, the above-named plaintiff instituted the above suit against you under Order VII Rule (1) read with section 26 of Civil Procedure Code for suit claim. You are hereby summoned to appear in the above Court in person or by Pleader duly instructed and able to answer all material questions relating to the above suit on the day **02-02-2024** at **10:30 A.M**. Take notice that in default of your appearance on that day and hour, the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

(By Order of the Hon'ble Court)
G.V.S. PURUSHOTHAMA RAO,
Advocate, Visakhapatnam.

చెరుకు పంటపై ఆసక్తి

4 గ్రామాల్లో సాగు

చెరుకు పనుల్లో నిమగ్నమైన రైతులు

ప్రజాశక్తి-పద్మనాభం : పద్మనాభం మండలంలో ప్రస్తుతం చెరుకు పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని సుమారు పది గ్రామాల్లో పదెకరాలు చెరుకు పంటను వేయడానికి రైతులు ముందుకొచ్చారు. ఇంత వరకు మండలంలో అరకొరగానే చెరుకును పండించేవారు. ప్రస్తుతం రైతులు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. విలాస్‌ఖాన్‌పాలెం, పొట్నూరు, మద్ది, గంధవరం, అన్నంరాజుపేట గ్రామాల్లో రైతులు ముందుకు వచ్చి సాగుచేస్తున్నారు. వరి, రాగి, జొన్న తదితర పంటలకు ఎక్కువ పెట్టుబడులు పెట్టడంతో పాటు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటను కోల్పోతున్నారు. దీని వల్ల పంట నష్టపోయి రైతులు అప్పులపాలవుతున్నారు. దీంతో ఆ పంటలను పక్కకుపెట్టి చెరుకు వైపు రైతులు మొగ్గుచూపుతున్నారు.

పంట మార్పిడి చేస్తున్నాం

ప్రస్తుతం పండిస్తున్న పంటలతో తీవ్ర నష్టపోతున్నాం. పంట మార్పిడితో పాటు పంట వేయడానికి ఫ్యాక్టరీ యాజమాన్యం సహాయం చేయడం వల్ల చెరుకు పంటను వేయడానికి ముందు కొస్తున్నాం.

బోని త్రినాధం
రైతు

సంకెళ్లు ఫ్యాక్టరీ ద్వారా రైతుకు ప్రోత్సాహం

రైతులను ప్రోత్సహించడానికి సంకెళ్లు సుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఎకరానికి అప్పు పద్ధతిలో మూడు టన్నులు చెరుకు విత్తనం, ఎరువులు ఇచ్చి ప్రోత్సహిస్తోంది. ముందు చేతి పెట్టుబడి లేకపోవడంతో రైతులు చెరుకును వేసేందుకు మొగ్గుచూపుతున్నారని సుగర్ ఫ్యాక్టరీ ఫీల్డుమ్యాన్ బి.ఆదిబాబు తెలిపారు. మొదటి సంవత్సరంలో ఎకరానికి 25 టన్నులు చెరుకు దిగుబడి తెచ్చిన రైతులకు ఎకరానికి రూ.11,500 రాయితీ కూడా చెల్లిస్తున్నారు. రైతు పొలం నుంచి బీమసింగి సుగర్ ఫ్యాక్టరీకి చెరుకు అప్పగించిన రైతుకు టన్నుకు రూ.2790 చెల్లిస్తున్నారు. ప్రతి పది రోజులకూ బకాయి లేకుండా చెరుకు తోలిన రైతులకు పూర్తి సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. ఈ ఏడాది మూడు వేల టన్నులకు లక్ష్యంగా పెట్టుకొని ఫ్యాక్టరీ పనిచేస్తోంది. దీంతో రైతులకు ఆందుబాటులో ఫ్యాక్టరీ ఉద్యోగులను ఉంచుతున్నారు.

ఫ్యాక్టరీ సహకారం

రైతులు ప్రస్తుతం పండిస్తున్న పంటలకు దిగుబడి లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చెరుకు వేసేందుకు ఫ్యాక్టరీ ద్వారా రైతులకు సహకారం అందిస్తున్నాం. రైతులకు చెరుకు పంట గురించి వివరించడంతో ఈ ఏడాది నాలుగు గ్రామాల్లో పది ఎకరాల్లో చెరుకు పంటను వేస్తున్నారు.

ఆదిబాబు
ఫీల్డుమ్యాన్

అప్పన్నను దర్శించిన ప్రముఖులు

ప్రజాశక్తి-సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామిని శనివారం వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎస్‌టి కమిషన్ చైర్మన్ డాక్టర్ జివి శంకరరావు దంపతులు, జివిఎంసి కమిషనర్ సాయికాంత్‌వర్మ దంపతులు వేర్వేరుగా దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఈవో సింగాల శ్రీనివాసమూర్తి ఆలయ సంప్రదాయం ప్రకారం సాదరంగా స్వాగతం పలికారు. వీరు ముందుగా కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వామి అంతరాలయంలోనూ, గోదాదేవి సన్నిధిలోనూ, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆస్థాన మండపంలో అర్చకులు ఆశీర్వదించారు. వారిని ఈవో సింగాలు శ్రీనివాసమూర్తి సాలువతో సత్కరించి, స్వామివారి ప్రసాదాన్ని, చిత్రపటాన్ని అందించారు.

జనసేన పంచాయతీ అధ్యక్షునిగా నానాజీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని టి.నగరపాలెం గ్రామ జనసేన అధ్యక్షునిగా అదే గ్రామానికి చెందిన ఇద్దిపిల్లి నానాజీని పార్టీ అధిష్టానం నియమించింది. ఇందుకు గాను పార్టీ అధినేత పవన్‌కల్యాణ్‌కు, నియోజకవర్గ ఇంఛార్జి పంచకర్ల సందీప్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

25న భీమిలిలో వైసిపి ప్రాంతీయ సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : వైసిపి క్యాడర్‌ను రానున్న అసెంబ్లీ ఎన్నికలకు దిశా నిర్దేశం చేసేందుకు ఉద్దేశించిన పార్టీ రీజియన్ సమావేశం ఈ నెల 25వ తేదీన భీమిలిలో జరుగనుందని స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. స్థానిక క్యాంప్ కార్యాలయంలో శనివారం పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. రీజియన్ సమావేశానికి ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి రానున్నట్లు వివరించారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ సమావేశంలో జివిఎంసి నాలుగో వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి.పెదబాబు, ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్య నారాయణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

వ్యాయామ పరికరాలు అందజేత

ఓపెన్ జిమ్‌లో ఏర్పాటుచేసిన వ్యాయామ పరికరాలు ఇవే

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం, చిప్పాడ,దివీస్ ఆధ్వర్యాన టి.నగరపాలెంలో గతంలో ఏర్పాటుచేసిన ఓపెన్ జిమ్‌కు అదే సంస్థ ప్రతినిధులు శనివారం వ్యాయామ పరికరాలను అందజేశారు. సర్పంచ్ పొట్నూరు చాయా గౌతమి, ఎంపిటిసి సభ్యులు పల్లా నీలిమ ద్వారా వ్యాయామ పరికరాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివీస్ ప్రతినిధులు వి శ్రీనివాస్, పి.శేఖర్‌బాబు, కె.నరసింహ, స్థానిక వైసిపి నాయకులు చంద్రశేఖర్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి- కశింకోట

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన కశింకోట మండలం బయ్యవరం ఎస్‌సి కాలనీలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... బయ్యవరం ఎస్‌సి కాలనీకి చెందిన బరుకు గోవింద (43) శుక్రవారం రాత్రి భోజనం చేసి పడుకున్నాడు. శనివారం ఉదయానికి చనిపోయి ఉన్నాడు. ఆయన నోటి నుండి నురగ రావడంతో అనుమానం వచ్చి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో డిఎస్‌పి సుబ్బరాజు ఆధ్వర్యాన పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్‌ను రప్పించి ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల నుండి వివరాలు సేకరించారు. మృతుడు గోవింద తల్లి వెంకయ్యమ్మ నుండి ఫిర్యాదు స్వీకరించారు. తన కొడుకు గోవిందది సహజ మరణం కాదని, తన కొడుకు మృతికి తన కోడలు శివలక్ష్మి కారణమని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మృతుడు భార్య శివలక్ష్మిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించారు. సిఐ వినోద్‌బాబు అనుమానాస్పదంగా మృతి చెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గోవిందకు, ఆయన భార్య శివలక్ష్మికి కొంత కాలంగా గొడవలు జరుగుతున్నాయని, ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి మద్యంలో పురుగులు మందు కలిపి శివలక్ష్మి ఇవ్వడంతోనే గోవింద మృతి చెందినట్లు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం రిపోర్టు వస్తే మృతికి గల కారణాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. అదుపులో ఉన్న శివకుమారిని పోలీసులు విచారిస్తున్నారు.

కారు బోల్తా పడి ఒకరు మృతి

మరో ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలం పరవాడపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం కారు బోల్తా పడి ఒకరు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల తెలిపిన వివరాలు ప్రకారం... విశాఖ జిల్లా అగనంపూడికి చెందిన ఈత భాస్కరరావు, ఈత మురళీ గణేష్, రెడ్డిపల్లి వెంకటరావు కారులో రాజమండ్రి వెళ్లి ఆస్తికులు కలిపి, తిరిగి వస్తుండగా, పరవాడపాలెం దగ్గరకు వచ్చేసరికి కారు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఈత భాస్కరరావు (28) అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ ఈత వాసుదేవరావు, ఈత మురళీగణేష్, రెడ్డిపల్లి వెంకటరావు తీవ్రంగా గాయపడ్డారు. వీరిని 108 అంబులెన్స్‌లో అనకాపల్లి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనకాపల్లి ఎన్‌టిఆర్ ఆసుపత్రికి తరలించారు. ఎఎస్‌ఐ సుందరమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోడి పందాల శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-యంత్రాంగం

పద్మనాభం : పద్మనాభం మండలంలోని పొట్నూరు గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిఐ ఎన్.సన్యాసినాయుడు ఆధ్వర్యాన శనివారం పోలీసులు దాడి చేశారు. తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నారు. రెండు కోడిపుంజులు, రూ.2750 నగదు, 8 ద్విచక్రవాహనాలు, 7 సెల్‌ఫోన్లు సీజ్ చేశారు. 9 (2) ఎపి గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

రోలుగుంట:మండలంలోని దిబ్బపాలెం గ్రామ శివారులో కోడిపందాలపై దాడులు నిర్వహించినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. ఈ దాడుల్లో 13 మందిని అదుపులో తీసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద రూ.3200 నగదు, ఐదు కోడిపుంజులు స్వాదీనం చేసుకున్నామన్నారు.

జూదరుల అరెస్టు

పద్మనాభం - యంత్రాంగం

ప్రజాశక్తి : మండలంలోని రెడ్డిపల్లి వైన్ షాప్ ఎదురుగా అరటి తోటలో పేకాట ఆడుడుతున్న 8 మందిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు సిఐ ఎన్.సన్యాసినాయుడు నేతృత్వంలో పోలీసులు దాడిచేశారు. 8 మందిని అరెస్టుచేసి రూ.6110 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. 9 (1) ఎపి గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదుచేసినట్లు సిఐ తెలిపారు.

బుచ్చయ్యపేట : మండలంలోని పెద్ద మదీన శివారు ప్రాంతాల్లో పేకాట శిబిరంపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. శిబిరంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులో తీసుకొని వారి నుండి రూ.40,800 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డి.ఈశ్వరరావు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-యంత్రాంగం
విశాఖలో పలుచోట్ల సంక్రాంతి సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు.

శంకర్ ఫౌండేషన్‌లో...
వేపగుంట : నాయుడుతోటలోని శంకర్ ఫౌండేషన్‌లో సంక్రాంతి సంబరాలను ఉత్సాహంగా జరుపుకున్నారు. వారం రోజులుగా శంకర్ ఫౌండేషన్ ఉద్యోగులకు క్రికెట్, బాడ్మింటన్, కబడ్డీ, టగ్‌ఆఫ్ వార్, మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కె.రాధాకృష్ణన్, డాక్టర్లు టి.రవీంద్ర, నాశ్రీన్, శిరీష, కృష్ణ, చల్ల, పిఆర్ డిజిఎం కె.బంగార్రాజు, కె.వేణుగోపాల్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. ఆటల పోటీలలో విజేతలకు ఆత్మకూరి కృష్ణకుమార్, కె.రాధాకృష్ణన్, సీనియర్ డాక్టర్లు బహుమతులు అందజేశారు.

మధురవాడ : ఎండాడలోని వైసిపి కార్యాలయంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు పేడాడ రమణికుమారి ఆధ్వర్యాన సంక్రాతి సంబరాలు నిర్వహించారు. ముందుగా భోగిమంట వేశారు. అనంతరం రమణకుమారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యే ఎస్ఎ. రెహ్మాన్, నాయకులు పేర్ల విజయచంద్ర, ఆనంద్, సుజాత నూకరాజు, అనూష పట్నాయక్, చొక్కాకుల వెంకటరావు, సుజాత సత్యనారాయణ, కొండా రాజీవ్‌గాంధీ తదితరులు పాల్గొన్నారు.

కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన సంబరాల్లో చిన్నారులు, ఉపాధ్యాయులు

విజేతలకు బహుమతులు అందచేస్తున్న ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ కృష్ణకుమార్, కె.రాధాకృష్ణన్

కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో...
ఎంవిపి.కాలనీ : ఉషోదయ జంక్షన్ వద్దగల కిడ్స్ గార్డెన్ పబ్లిక్ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. హరిదాసు, గంగిరెద్దుల వేషధారణ, తెలుగింటి ఆడపిల్లల వస్త్రధారణ, పల్లెటూరి జానపద నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సంబరాల్లో భాగంగా పాఠశాల ప్రాంగణాన్ని శోభాయ మానంగా అలంకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సాయి లక్ష్మి, అధ్యాపకులు పాల్గొన్నారు.

16వ వార్డులో..
జివిఎంసి 16వ వార్డు కెఆర్ఎం కాలనీలో వార్డు కార్పొరేటర్ మొల్లి లక్ష్మీ అప్పారావు ఆధ్వర్యాన సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా విశాఖ ఎంపీ, వైసిపి తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి.సత్యనారాయణ హాజరయ్యారు. ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో స్మార్ట్ సిటీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గన్నమనేని వెంకటేశ్వరరావు, నాయకులు చోళంగి నాగేశ్వరరావు, పి.శ్రీనివాసరెడ్డి, ప్రదీప్, పోలరత్నం, కందిమల్ల రాజశేఖర్ పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాగిరెడ్డి

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి -గాజువాక : వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేస్తున్నట్లు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తెలిపారు. జివిఎంసి 76వ వార్డులో రూ.63 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్లు, కాలువల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, గాజువాకలోని అన్ని మురికివాడల్లో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. దొడ్డి రమణ మాట్లాడుతూ, వార్డులలో కాలువలు కల్వర్టులు, పార్కుల నిర్మాణం కోసం అధిక ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాటికొండ జగదీష్, కాకినాడ పెంటరావు, మంత్రి శంకర్‌నారాయణ, గొంప రమేష్, రామజ్యోతి, బాలాజీ, శరత్ కుమార్, కల్లూరు సత్యప్రసాద్, పరమేశ్వరి, పత్రి దేవి, వేణు పాల్గొన్నారు.

టిడిపి - వైసిపి మధ్య ప్రొటోకాల్ రగడ

ప్రజాశక్తి-పెందుర్తి : జివిఎంసి 94వ వార్డు పరిధి పురుషోత్తపురం యాదవ సామాజిక భవనం ప్రారంభోత్సవంలో టిడిపి, వైసిపి నాయకులు మధ్య శనివారం ప్రొటోకాల్ వివాదం చోటు చేసుకుంది. ప్రొటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావును ఆహ్వానించకపోవడంతో ఎమ్మెల్యే తీరుపై టిడిపి నాయకులు అసహనం వ్యక్తం చేస్తూ కేకలు వేశారు. దీంతో అక్కడున్న వైసిపి నాయకులు కూడా ఎదురు దాడి చేయడంతో వివాదం చోటుచేసుకుంది. ఇక్కడ ఆహ్వానాల విషయం తనకు తెలియదని చెప్పి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తప్పించుకున్నారు. స్థానిక కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, జివిఎంసి నిధులతో చేపట్టే కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్లను పిలవాల్సిందేనని స్పష్టంచేశారు. తాము ప్రజలతో రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులమని ప్రతిసారీ ప్రొటోకాల్ విషయంలో ఎమ్మెల్యే పక్షపాతం చూపిస్తున్నారని విమర్శించారు. స్థానిక వైసిపి నాయకుడు చందు యాదవ్ మాట్లాడుతూ కార్యక్రమాన్ని కావాలనే టిడిపి నాయకులు రభస చేశారని ఆరోపించారు. స్థానిక పెద్దలు సర్ది చెప్పడంతో వివాదం సర్దుమణిగింది.

మహిళలకు బహుమతి ప్రదానోత్సవం చేస్తున్న రమాకుమారి

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : జివిఎంసి 89వ వార్డు పరిధి వైసిపి వార్డు అధ్యక్షుడు బతంశెట్టి రేణుకగోపాలకృష్ణ ఆధ్వర్యాన నిర్వహించిన ముగ్గులు పోటీల్లో గెలుపొందిన మహిళలకు కొత్తపాలెంలో బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్ల రమా కుమారి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ముగ్గులతోనే సంక్రాంతి శోభ సంతరించుకుంటుందన్నారు. నిత్యం కుటుంబ బాధ్యతలతో సతమతమయ్యే గృహిణులు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ఉపశమనం కలిగించేందుకు మాత్రమే ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ముగ్గుల పోటీల్లో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అయితంశెట్టి సత్యవతి, కొత్తపాలెం కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ ఆళ్ళ పైడిరాజు, వైసిపి నాయకులు అయితంశెట్టి కోటేశ్వరరావు, గవర నాయుడు, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

15న పతంగుల పండగ

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆఫ్ భీమిలి (ఫాబ్) ఆధ్వర్యాన ఈ నెల 15న స్థానిక సాగర తీరాన పతంగులను ఎగురవేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు కిషోర్, సూర్యశ్రీనివాస్, కె.సన్నీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 నుంచి 9 గంటల వరకు పతంగుల పండగ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గీతం దూర విద్య డిగ్రీ, పీజీ కోర్సుల అడ్మిషన్లు

ప్రజాశక్తి -మధురవాడ : దూర ప్రాంతాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తూ ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే వారికి, వివిధ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ చదువు కొనసాగించాలనుకునేవారికి నామ మాత్రపు రుసుముతో డిగ్రీ, పీజీ కోర్సులు చదువుకునే అవకాశాన్ని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ లెర్నింగ్ (సిడిఒఎల్) ద్వారా అందుబాటులోకి తెస్తున్నట్లు సిడిఎల్ డైరక్టర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. మొదటి దశలో బిఎ, బికామ్ డిగ్రీ కోర్సులతో పాటు ఎమ్ఎ ఇంగ్లీషులో ఈ ఏడాది ప్రవేశాలను కల్పిస్తున్నామని వెల్లడించారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గుర్తింపుతో నిర్వహిస్తున్న ఈ కోర్సులలో ప్రవేశం పొందేవారికి ఆన్‌లైన్ ద్వారా స్టడీ మెటీరియల్ అందజేస్తామని తెలిపారు. ఈ కోర్సులలో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలకు గీతం సిడిఎల్ వెబ్ సైట్‌ను పరిశీలించాలని సూచించారు. జనవరి 14 నుంచి ప్రవేశ దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను ఫిబ్రవరి 29వ తేదీలోగా అందజేయాలని వివరించారు. విశాఖ నగరంలోని వారు మరింత సమాచారం కోసం దొండపర్తిలో గల గీతం సిడిఎల్ కేంద్రాన్ని సంప్రదించాలని డైరక్టర్ సూచించారు.

'ఉక్కు' లో 29, 30 తేదీల్లో సమ్మె

నోటీసు అందించిన కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి-ఉక్కునగరం : ఎన్‌జెపిఎస్‌లో కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 29, 30 తేదీల్లో సమ్మె చేయనున్నట్లు ప్రకటిస్తూ అఖిలపక్ష కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు ఉక్కు సిజిఎం (హెచ్ ఆర్) సాత్యకిచక్రవర్తి, పర్సనల్ అధికారి ప్రియాంకలకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు లేబర్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఒ.వి.రావు మాట్లాడుతూ, ఎన్‌జెపిఎస్‌లో కనీసం రూ.8 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, నిర్వాసితులకు శాశ్వత ఉపాధి కల్పించాలని తదితర పది డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు నమ్మి రమణ, జి.శ్రీనివాసరావు, నందికి తాతారావు, వంశీ, యు.అప్పారావు, వేణురెడ్డి, పిట్ట రెడ్డి, ఉమ్మిడి అప్పారావు, సిహెచ్.నర్సింగరావు పాల్గొన్నారు.

సమ్మె నోటీసును అందిస్తున్న కాంట్రాక్టు కార్మికులు

15న జూ పార్కు సెలవు రద్దు

ప్రజాశక్తి - ఆరిలోవ : మకర సంక్రాంతి సందర్భంగా సందర్శకుల సౌకర్యార్థం సోమవారం ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలను తెరవనున్నట్లు జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం బదులుగా మంగళవారం జూ పార్కుకు సెలవు దినంగా ప్రకటించారు. ఈ విషయాన్ని సందర్శకులు గమనించాలని కోరారు.

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు భాగ్యేష్

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో పలు పతకాలు సాధించిన భీమిలి ప్రాంతానికి చెందిన ఏడవ తరగతి విద్యార్థి కోలా భాగ్యేష్ ఈ నెల 17 నుంచి 21వ తేదీ వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచిలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీల్లో ఎపి రాష్ట్రం నుంచి పాల్గొననున్నారు. 14 ఏళ్ల లోపు బాలుర 67వ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థి భాగ్యేష్ పాల్గొనున్నట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యార్థి మధురవాడ ఎస్ఎఫ్ఎస్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక వ్వడం పట్ల స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో పాటు ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అక్కరమాని చినబాబు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, స్కూల్ ప్రిన్సిపల్ హర్షం వెలిబుచ్చారు. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చాటాలని ఆకాక్షించారు.

'సంక్రాంతి' కళాకారుల జీవనం దుర్భరం

- నెల రోజుల ఆదాయంతోనే ఏడాదంతా జీవనం
- ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు

ప్రజాశక్తి- కశింకోట

సంక్రాంతి వచ్చిందంటే గ్రామాల్లో సందడి కనిపిస్తుంది. ప్రతి ఏడాది ధనుర్మాసంలో హరిదారుల హరి కీర్తనలు నెల రోజుల పాటు గ్రామాల్లో మారుమోగుతాయి. తెల్లవారుజామున 3 గంటల నుండే బుడబుక్కల వారి హడావుడి అంతా ఇంతా కాదు. ఈ నెల రోజులు గ్రామాల్లో సందడి చేసే ఈ కళాకారుల జీవనం మాత్రం అత్యంత దుర్భరం. పూర్వ కాలం నుండి వస్తున్న సంప్రదాయ కళలను కాపాడటం కోసం, పూటగడవడం కష్టమైనా వీటిని కొనసాగిస్తున్నారు.

మాకవరపాలెం తామరం గ్రామానికి చెందిన మేకల హరిదాసు ప్రతిరోజు ఉదయం నుండి మధ్యాహ్నం రెండు వరకు హరి కీర్తనలు పాడుకుంటూ గ్రామాల్లో తిరుగుతూ ఉంటారు. ఇంటిముందుకు వచ్చిన హరిదాసుకు బియ్యం, డబ్బులు వేస్తూ ఉంటారు. ఈ నెల రోజుల పాటు వచ్చిన ఆదాయంతో సంవత్సరం మొత్తం కుటుంబ పోషణ సాగించాల్సి వస్తుందని హరిదాసు తెలిపారు. అనకాపల్లి మండలం రేబాక గ్రామానికి చెందిన రేబాక అప్పారావు బుడబుక్కల కళాకారుడు. ఆయన బుడబుక్కల వేషధారణతో ఈ నెల రోజులు గ్రామాల్లో తెల్లవారుజామున మూడు గంటల నుండి ఉదయం ఏడు గంటల వరకు ప్రతి ఇంటికి వెళ్లి వారి గోత్రం నామాలతోనూ వారిని పొగుడుతూ, వారి పెద్దలను స్మరింపజేస్తారు. పూర్వ ఆచార సాంప్రదాయాలను ఇప్పటికీ కొనసాగిస్తున్నట్లు అప్పారావు తెలిపాడు.

మేకల హరిదాసు (హరిదాసు), రేబాక అప్పారావు (బుడుబుక్కలు)

తనకు ఈ సీజన్లో ప్రతి ఇంటికి 50 రూపాయల వరకు ఇస్తూ ఉంటారని, ఈ నెలలో వచ్చిన ఆదాయంతోనే ఏడాదంతా గడపాల్సి ఉంటుందని అప్పారావు చెప్పారు. తమ కుటుంబాలు పూర్వ నుండి సాగిస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకోవడానికే వీటిని కొనసాగిస్తున్నామని హరిదారు, అప్పారావు తెలిపారు. అయితే సంవత్సరంలో 11 నెలల పాటు తమకు ఏ పనీ ఉండటం లేదని, దీంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమకు ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని వీరు కోరుతున్నారు.

నమూనాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

సాగు ఉపయుక్త నమూనాల ప్రదర్శన

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నైరా, వ్యవసాయ కళాశాల, కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు శనివారం మండలంలోని పి.భీమవరంలో రైతు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు సాగకు ఉపయుక్తంగా ఉండే నమూనాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏడి పీవీకే జగన్నాథరావు, ఏడిఏ రవీంద్రనాథ్, డీన్ జోగినాయుడు, శాస్త్రవేత్తలు ఎన్.రాజకుమార్, కిషోర్ కుమార్, సత్తిబాబు, డాక్టర్ సౌజన్య, కళాశాలల విద్యార్థినులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మేలుకొలుపు ఊరేగింపులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

సంక్రాంతి పండగ సందర్భంగా నెల రోజులుగా మండలంలోని జగ్గన్నపేట, తిమ్మరాజుపేట, కొండకర్ల, హరిపాలెం, దుప్పెర్ల తదితర గ్రామాల్లో మేలుకొలుపు ఊరేగింపులు చేస్తున్నారు. తెల్లవారుజామున స్నానాలు చేసి దేవుని ప్రతిమను పల్లకిలో పెట్టి గ్రామమంతా ఊరేగింపుగా తిరుగుతున్నారు. దేవుని నామస్మరణతో ఆడ మగ కలిసి పూజలు చేస్తున్నారు. అచ్చుతాపురంలో శ్రీకన్యకా వాసవి పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేకమైన పూజలు నిర్వహించి సహపంక్తి భోజనాలు చేశారు.

గ్రామాల్లో భరత్ కుమార్ విస్తృత పర్యటనలు

ప్రజాశక్తి- కశింకోట

వైసిపి ఆనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా కొత్తగా నియమితులైన మలసాల భరత్ కుమార్ కశింకోట మండలంలోని కన్నూరుపాలెం, చరకం, అడ్డం, భీమవరం గ్రామాలలో శనివారం పర్యటించి పరిచయ వేదికల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఉన్నత స్థితికి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, జడ్పిటిసి దంతలూరి శ్రీధర్ రాజు, వైసిపి మండల అధ్యక్షులు మలసాల కిషోర్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కరక సోమునాయుడు, డైరెక్టర్ గొంతిన శివ, సర్పంచులు వెన్నల చిన దేముళ్లు, సిరపరపు శివ, బండారు వాసు, హనుమంతు వెంకట లక్ష్మణరావు, ఎంపిటీసీలు ఆల్లం శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిచయ వేదికలో పాల్గొన్న భరత్‌కుమార్

వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా పలక రవి

ప్రజాశక్తి-అనకాపల్లి

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శిగా పలకా రవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డిని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉత్తరాంధ్ర సమన్వయకర్త వైవి సుబ్బారెడ్డి, డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, రాష్ట్ర పరిశ్రమలు శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, పార్లమెంట్ సభ్యురాలు బీశెట్టి వెంకట సత్యవతికి పలకా రవి ధన్యావాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పార్టీ విజయానికి కృషి చేయాలని సుబ్బారెడ్డి సూచించారని పలకా రవి తెలిపారు.

వైవి.సుబ్బారెడ్డిని కలిసిన పలక రవి

జిల్లా ప్రజలకు సిపిఎం భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజాశక్తి- అనకాపల్లి

తెలుగు వారితో పాటు దక్షిణాది రాష్ట్రాల ప్రజలు ఎంతో గొప్పగా జరుపుకొనే సంక్రాంతి పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు, పార్టీ శ్రేణులకు సిపియం అనకాపల్లి జిల్లా కమిటీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కే లోకనాథం శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ధాన్యపు రాశులు ఇంటికి చేరే కాలం కావడంతో రైతులు సంతోషంతో జరుపుకొనే సాంప్రదాయపు పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. పచ్చగా కలకలలాడాల్సిన పల్లె సీమలు నేడు ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలతో విలవిలలాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దానికితోడు కరువు కాటకాలు, వరదలు ముంచెత్తి పల్లెలను మసకబారుస్తున్నాయని, పంటపోయిన అన్నదాతలు పరిహారం కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. కూలీలు ఉపాధిలేక వలసలు పోతున్నారన్నారు. మరోవైపు నెలరోజులకు పైగా తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నారని, సంక్రాంతిలోపు తమ సమస్య పరిష్కారమవుతుందని ఎదురుచూసిన అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం పంతానికి పోయి పగపట్టిన పాములా బాధిస్తుందని విమర్శించారు. ఒకవైపు ప్రభుత్వ విధానాలు మరో వైపు ప్రకృతి వైపరీత్యాలు కలిసి సంక్రాంతి పండగను సంతోషంగా జరుపుకోలేని దుస్థితి నెలకొందని వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా పునరాలోచించి అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఇంటిల్లపాది సంతోషంగా కుటుంబాలు గడేపాలా ప్రభుత్వం తక్షణమే పరిష్కారానికి తగిన మార్గం అన్వేశించాలని లోకనాథం కోరారు.

డైరీ కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీ సత్యవతి

డైరీ, కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి

ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల డైరీ, క్యాలెండర్‌ను అనకాపల్లి పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ బివి సత్యవతి చేతుల మీదగా శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల యూనియన్ జిల్లా అధ్యక్షులు కోవెల రవి, ప్రధాన కార్యదర్శి నేమాల రమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పళ్ళ బాబ్జి పాల్గొన్నారు.

పాలక్యాన్లు అందజేస్తున్న దిలీప్‌కుమార్ తదితరులు

రైతులకు పాలక్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి

తుమ్మపాల గ్రామపంచాయతీలో అమూల్ డెయిరీ పాడి రైతులకు ప్రోత్సాహకాలుగా శనివారం పాలకేన్లను పంపిణీ చేయడం జరిగింది. సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 130 మంది రైతులకు 130 స్టీల్ క్యాన్లను దిలీప్ చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ అమూల్ డెయిరీ తుమ్మపాల గ్రామపంచాయతీ ప్రాంగణంలో కేవలం ఐదు లీటర్ల పాల సేకరణతో ప్రారంభించి నేడు రోజుకి 700 లీటర్లు పాలు ఉత్పత్తిదారుల ద్వారా సేకరిస్తుందని చెప్పారు. పాడి రైతులకు 30 వేల రూపాయల నుండి 90 వేల రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. గవర్నమెంట్ నుండి కూడా సబ్సిడీ లోన్ ద్వారా రైతులకు ఇప్పించి ఇంకా పాలు ఉత్పత్తిదారులకు సంఖ్యను పెంచుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నీరు వెంకటలక్ష్మి చంటి, పాల డెయిరీ అధ్యక్షురాలు పడాల శారద, వార్డ్ మెంబర్లు తర సత్యారావు, వెలగా మోది నాయుడు, పడాల గణపతి, ఆర్టీసీ సత్యనారాయణ, అమూల్ డెయిరీ సిబ్బంది పాల్గొన్నారు.

కోలాట బృందానికి విరాళం

ప్రజాశక్తి-ఆనందపురం

ఆనందపురం గ్రామ సర్పంచ్ చందక లక్ష్మి కుమారుడు బాబీ పుట్టినరోజు సందర్భంగా ఆనందపురం కోలాట బృందానికి రూ.20వేలు విలువచేసే సౌండ్ సిస్టమ్‌ను అందజేశారు. ముందుగా పుట్టిన రోజు వేడుకలు కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. అనంతరం గ్రామానికి చెందిన కోలాట బృందం నృత్యాలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు చందక సూరిబాబు, సచివాలయ కన్వీనర్ షిణగం రామారావు, మండల యూత్ ప్రెసిడెంట్ చందక స్వామీ, గ్రామ యూత్ ప్రెసిడెంట్ చందక శంకర్ తదితరులు పాల్గొన్నారు

సౌండ్ సిస్టమ్‌ను అందిస్తున్న చందక లక్ష్మి కుటుంబీకులు

పేదలకు నిత్యావసరాలు అందజేస్తున్న ఛారిటీ బాక్స్ ప్రతినిధులు

నిరుపేదలకు 'ఛారిటీ బాక్స్' సాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సంక్రాంతిని పురస్కరించుకొని 'ఛారిటీ బాక్స్' ఆధ్వర్యాన నగరంలోని పలుచోట్ల శనివారం నిరుపేదలకు నిత్యావసరాలు అందజేశారు. పాత పోస్టాఫీసు, ఎంవిపి కాలనీ, పెదవాల్తేరు, తాటిచెట్లపాలెం, శివాజీపాలెం తదితర ప్రాంతాలలో ఎంపిక చేసిన నిరాశ్రయులకు నిత్యావసరాలు అందజేశారు. ఒక్కో కిట్‌లో 15 రకాల వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్స్ ప్రతినిధులు చెక్కా రమాదేవి, దొలూరు శంకరరావు మాట్లాడుతూ తెలుగు లోగిళ్లలో సంక్రాంతి పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఎంతో ఉత్సాహంగా ఈ పండుగను జరుపుకుంటారని తెలిపారు. పేద, ధనిక తేడా లేకుండా పండుగ మూడు రోజులు అందరూ సంతోషంగా గడుపుతారని చెప్పారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని అత్యంత దయనీయంగా జీవనం గడుపుతున్న కుటుంబాలను ఎంపిక చేసి ఈ నిత్యావసరాలు అందజేశామన్నారు. విశాఖ నగరంతో పాటు తుని, శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, బాపట్ల జిల్లాలోని మార్టూరు గ్రామాల్లో పేదలకు చారిటీ బాక్స్ ఆధ్వర్యంలో నిత్యావసరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. విశాఖపట్నంలోని నిరుపేద విద్యార్థి చదువు బాధ్యతను చారిటీ బాక్సు తీసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మోజు నూకరాజు, కె.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సోమవారం స్పందన రద్దు

ప్రజాశక్తి-అనకాపల్లి

మకర సంక్రాంతి పండగ సందర్భంగా ఈనెల 15న సోమవారం కలెక్టరేట్ సమావేశ హాల్లో జరిగే స్పందన-జగనన్నకు చెప్పుదాం కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి దయానిధి ఒక ప్రకటన లో తెలిపారు.

జీతాల బకాయిలు చెల్లించాలని

ఆసుపత్రి ఎదుట కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-కె.కోటపాడు

స్థానిక వైద్య విధాన పరిషత్ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్మికులకు రెండు నెలలుగా బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యాన శనివారం ఆసుపత్రి ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు వైఎన్.భద్రం మాట్లాడుతూ రెండు నెలలుగా జీతాలు ఇవ్వకుంటే కార్మికులు పండుగ ఎలా చేసుకుంటారని ప్రశ్నించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, 549 జీవో ప్రకారం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫారంతో పాటు ఆరు నెలలకు ఒకసారి కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను ఆప్కాస్ కార్పొరేషన్లో చేర్చాలని కోరారు. సిపిఐ నాయకులు వేచలపు కాసుబాబు మాట్లాడుతూ ఆసుపత్రి కార్మికుల సమస్యలపై నిరంతరం ఏఐటీయూసీ పోరాడుతుందని చెప్పారు. అనంతరం డాక్టర్ సునీల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు షేక్ మీరా సాహెబ్, ఎం దేవుడు బాబు, జనార్ధన్, కుసుమ, రేవతి, శానిటేషన్ వర్కర్లు అరుణకుమారి, ఈశ్వరమ్మ, నాగరత్నం, సత్యవతి, సెక్యూరిటీ సిబ్బంది ఎం నాగేష్, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తున్న కార్మికులు

గాజాపై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

గాజాకు మద్దతుగా ప్రపంచవ్యాపితంగా ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు శనివారం అనకాపల్లి జిల్లా జనసాహితి ఆధ్వర్యంలో నెహ్రూ చౌక్ వద్ద ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా రామచంద్రా థియేటర్ నుంచి యుద్ధ వ్యతిరేక, సామ్రాజ్య వ్యతిరేక, ఇజ్రాయిల్ వ్యతిరేక నినాదాలతో ఊరేగింపుగా జనసాహితీ సభ్యులు నెహ్రూ చౌక్ వద్దకు చేరారు. అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజలనుద్దేశించి జనసాహితి జిల్లా అధ్యక్షులు శివాజీ రావు మాట్లాడుతూ ఇప్పటికీ మూడు నెలలుగా గాజా, వెస్ట్ బ్యాంక్‌లలో ఇజ్రాయిల్ జరుపుతున్న దాడుల వలన వేలాది పిల్లలు, పౌరులు మరణించారని, హాస్పిటల్స్ మీద బాంబులు వెయ్యడం వలన వైద్యం అందక వందలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. పాలస్తీనా ప్రజలకు అండగా ప్రపంచ ప్రజానీకం నిలబడాలని పిలుపునిచ్చారు. జనసాహితీ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ అమెరికా, ఇంగ్లాండ్ వంటి సామ్రాజ్యవాద దేశాలు తమ ప్రయోజనాల కోసం ఇజ్రాయెల్‌తో పాలస్తీనా మీద దాడులు చేయిస్తుందని, దీనిని ప్రపంచ దేశాలు ఖండించాలన్నారు. మరో జనసాహితి సభ్యులు పెంటాద్రిరావు మాట్లాడుతూ తక్షణం ఇజ్రాయెల్ పాలస్తీనాపై దాడులు ఆపాలని, బయటనుంచి ఆహారం, వైద్య సహాయం అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాస్త్రి, రంగబాబు, ప్రసాద్, బి.శ్రీను, బలరాం తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న జన సాహితి ప్రతినిధులు

కనకమహాలక్ష్మి ఆలయ ఇఒ శిరీషకు సన్మానం

ఇఒ శిరీషను సత్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : బురుజుపేటలోని శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీషను స్థానిక శ్రీ కనకమహాలక్ష్మి చిల్లర వర్తకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన సన్మానించారు. డిసెంబర్ 13 నుంచి జనవరి 11 వరకు జరిగిన అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు విజయవంతం కావడం వెనుక శిరీష ఎంతగానో శ్రమించారని సంఘం అధ్యక్షులు ఎస్.కస్తూరి తెలిపారు. భక్తులకు మెరుగైన సదుపాయాలతో పాటు తగు సమయంలో అమ్మవారి దర్శనం అయ్యేలా చక్కగా ఏర్పాటు చేశారన్నారు. ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం తాము ప్రత్యక్షంగా గమనించామని, ఈ నేపథ్యంలోనే శిరీషను సన్మానించినట్లు తెలిపారు. అందరి సహకారంతోనే ఉత్సవాలను విజయవంతం చేయగలిగామని ఈవో కె.శిరీష ఈ సందర్భంగా అన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇ.లక్ష్మి ఇతర సభ్యులు కనకమహాలక్ష్మిమాత, వెంకటరత్నం, తులసీరత్నం, శ్రీను, గోవింద సంజీవి, ఆలయ ఎఇఒ కె.తిరుమలేశ్వరరావు పాల్గొన్నారు.

కార్మికులకు దుస్తులు అందజేస్తున్న సర్పంచ్ శ్రీనివాసరావు

పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం

మండలంలోని రేఖవానిపాలెం పంచాయతీ పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి కానుకగా సర్పంచ్ సమ్మిడి శ్రీనివాసరావు శనివారం దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

600 లీటర్ల బెల్లం పులుపు ధ్వంసం

ప్రజాశక్తి-కె.కోటపాడు

మండలంలోని కొరువాడ గ్రామంలో నాటుసారా తయారీకి ఉపయోగించే 600 లీటర్ల బెల్లం పులుపును పోలీసులు ధ్వంసం చేశారు. ఎ.కోడూరు ఎస్ఐ జె.రమేష్ తెలిపిన వివరాల ప్రకారం... కొరువాడలో నాటుసారా తయారు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించగా 600 లీటర్ల బెల్లం పులుపును గుర్తించారు. నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన ఆ బెల్లం పులుపును పూర్తిగా ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బెల్లం పులుపును ధ్వంసం చేస్తున్న పోలీసులు

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలివెళ్లాలి

ప్రజాశక్తి -కశింకోట

భారతదేశంలో గర్వించే వ్యక్తి అంబేద్కర్ అని, విజయవాడలో ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా నుండి పెద్ద సంఖ్య తరలివెళ్లాలని వైసిపి జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు అన్నారు. కశింకోటలోని తన నివాసంలో శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ అంబేద్కర్ కేవలం ఒక దళితుల నాయకుడు మాత్రమే కాదని, అన్ని కులాలు, అన్ని వర్గాల వారికి మేలు చేసే రాజ్యాంగాన్ని అందించిన మహా నేత అని పేర్కొన్నారు. దేశ పరిపాలన ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా నడుస్తుందన్నారు. ఆ మహనీయుని విగ్రహాన్ని ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 19న విజయవాడలో ఆవిష్కరిస్తున్నారని, దీనికి జిల్లా నుండి అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రానున్న ఎండా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని బోర్లు వేసి పైపులైన్ ద్వారా నీటిని అందించే ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామంలో ప్రముఖ చిత్రకారుడు వడ్డాది పాపయ్య విగ్రహాన్ని త్వరలో ఆవిష్కరిస్తామన్నారు. కశింకోట అభివృద్ధికి మంత్రి అమర్నాథ ఎంతో కృషి చేశారని, ఆయనకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

మాట్లాడుతున్న మళ్ళ బుల్లిబాబు

పండగకు ఉద్యోగస్తులను పస్తులు పెడుతున్న ప్రభుత్వం

ప్రజాశక్తి- అనకాపల్లి

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, సకల శాఖల మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి మొండి వైఖరితో ఉద్యోగస్తులను పండగ పూట పస్తులకు గురి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు విమర్శించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉద్యోగుల పట్ల అహంకార పూర్వకంగా వ్యవహరిస్తూ, నిర్లక్ష్య ధోరణితో మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాల కోసం ఆందోళన చేస్తున్న ఉద్యోగుల పట్ల నీచంగా మాట్లాడడం వైసిపి పెత్తందారి వ్యవస్థకు నిదర్శనమన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కంటే ఎక్కువ జీతం ఇస్తామని హామీ ఇచ్చి, నేడు మోసం చేయడం దారుణమన్నారు. అంగన్వాడీలు నెల రోజులుగా సమ్మె చేస్తుండగా, సమస్యలను పరిష్కరించకపోగా సమ్మె విరమించకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని సకల శాఖ మంత్రి సజ్జల ఉద్యోగులను బెదిరించడం దారుణమన్నారు. జీతాలు పెంచే సమస్య లేదని వారిని రెచ్చగొడుతున్నారన్నారు. జీతాలు బకాయిల గురించి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాలు పెంచాలని, మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెబాట పట్టారని, అయినా ఈ ప్రభుత్వంలో చలనం లేదన్నారు. పంచాయతీరాజ్ కార్మికులకు ఆరు మాసాలుగా జీతాలు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేయవలసిన సరుకులు కూడా పూర్తిగా ఇవ్వలేదన్నారు. ఇటువంటి ప్రభుత్వ చర్యలను ప్రజలు ఉద్యోగులు అందరూ గమనించి వైసీపీని సాగనంపడానికి నిర్ణయించుకున్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు మల్ల గణేష్, కోట్ని రామకృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు నాగజగదీష్

టిడిపితోనే బిసిల అభ్యున్నతి

జయహో బిసి కార్యక్రమంలో పలువురు నేతలు

ప్రజాశక్తి-రోలుగుంట:బిసిల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని అనకాపల్లి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు బుద్దా నాగ జగదీశ్వరరావు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, నియోజకవర్గం ఇన్చార్జి బత్తుల తాతయ్యబాబు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు చేపట్టిన జయహో బిసి కార్యక్రమంలో భాగంగా శనివారం రోలుగుంట పాల కేంద్రం వద్ద బీసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రానున్న రోజుల్లో బిసిలందరూ టిడిపికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లునాయుడు, బీసీ యాత సాధికార రాష్ట్ర కన్వీనర్ ఒనుం శ్రీనివాసరావు, అనకాపల్లి జిల్లా బీసీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, బీసీ కోఆర్డినేటర్ గుర్రం నూకరాజు, జిల్లా దేవాంగుల కన్వీనర్ బత్తుల లక్ష్మీ, మండల పార్టీ అధ్యక్షులు గుములూరు చంద్రమౌళి, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు సూర్య నాగ చంద్రుడు, రోలుగుంట ఎంపీటీసీ సుర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

మ్యానిఫెస్టోను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఊరేగిస్తున్న భక్తులు

ఘనంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి-నక్కపల్లి: ఉపమాక వెంకన్న ఆలయంలో శనివారం వెంకన్న తిరువీధి సేవ వైభవంగా జరిగింది. పుణ్యకోటి వాహనంపై శ్రీనివాసుడు, రాజాధిరాజ వాహనంపై గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను మాఢ వీధుల్లో ఊరేగించారు. పుష్ప తోటలో ఆలయ ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు, పీసపాటి శేషాచార్యులు, భాగవతం సాయి గోపాలాచార్యులు, నండూరి రాజ గోపాలాచార్యులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, మహేష్, గురుకులం విశ్రాంత ఉపాధ్యాయులు ఎంవి రామకృష్ణ, శివాలయం చైర్మన్ చెరుకూరి వెంకటేశ్వరరావు, సుంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గెలుపొందిన జట్టు

కబడ్డీ పోటీల విజేత ఎఎల్.పురం

ప్రజాశక్తి-గొలుగొండ:ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రీడా పోటీలు గొలుగొండ మండలం ఏఎల్ పురంలో ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ పోటీల్లో భాగంగా ఫైనల్ కబడ్డీ పోటీలు నిర్వహించారు. గుండుపాల, ఏఎల్ పురం సచివాలయం-1 పోటీ పడగా ఏఎల్పురం-1 టీమ్ పోటీలో గెలిచి ప్రధమ స్థానంలో నిలిచింది. గెలుపొందిన జట్లను నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, సర్పంచ్ లోచల సుజాతతో పాటు ఎంపిటిసిలు మామిడి కృష్ణ, బుల్లి ప్రసాద్, గొంప స్వామి, గ్రామ పెద్దలు అభినందించారు.

పశుదాణా విక్రయ కేంద్రాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలో వసుదాణా విక్రయ కేంద్రాలను శనివారం అధికారులు తనిఖీ చేశారు. మండలంలోని ఎల్.పొన్నవోలులో జంగం ఆనంద్‌రావుకు చెందిన పశుదాణా విక్రయ కేంద్రాన్ని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ చిట్టినాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాణా బస్తాలు నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023-24 సంవత్సరానికి సంబంధించిన 4వ త్రైమాసికంనకు షాపులో అమ్మకానికి సిద్ధంగా ఉన్న దాణా బస్తాల నుంచి నమూనాలు సేకరించి, పోషక విలువలు పశు దాణాలో వున్నది లేనిది తెలుసుకోవడానికి విశాఖపట్నంలోని ల్యాబ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు.

తనిఖీ చేపడుతున్న చిట్టినాయుడు

వినతిపత్రం ఇస్తున్న అప్పలరాజు

రైతులకు పరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ఇటీవల మిఛాంగ్ తుఫాన్‌తో మండలంలోని పి.ధర్మవరం గ్రామంలో పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ శనివారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు కోరారు. ఈ మేరకు తహసిల్దార్ విజయ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల సొసైటీ అధ్యక్షులు కర్రి బాబూరావు, మాజీ పాల సొసైటీ అధ్యక్షులు శ్రీపాదుల గోవిందరావు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్:ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ శనివారం క్యాంపు తన కార్యాలయంలో పలువురి బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. పెదబొడ్డేపల్లికి చెందిన పెదిరెడ్ల వెంకట నర్సింగరావు(మెకానిక్ శ్రీను) కరోనాతో చనిపోయారు. వారి కుటుంబానికి రూ.3లక్షల చెక్కును అందించారు. నర్సీపట్నం మండలం గురందొరపాలెం గ్రామానికి చెందిన పక్కుర్తి బెన్నిబాబు బ్రెయిన్ ఆపరేషన్‌కి గాను రూ.1.20లక్షల చొప్పున మొత్తం రూ.4.20లక్షల చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కౌన్సిలర్ మాకిరెడ్డి బుల్లిదొర, వైసిపి మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు పాల్గొన్నారు.

దుప్పట్లు ఇస్తున్న ట్రస్టు నిర్వాహకులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని రేవుపోలవరం, కొత్త రేవుపోలవరం గ్రామాల్లో 80 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ముసలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బంగారు చిట్టి శనివారం మాట్లాడుతూ, చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేవుపోలవరం సర్పంచ్ చోడిపల్లి గోవింద్, గనగళ్ళ రాజేష్, చోడిపల్లి గంగరాజు, ఎరిపల్లి ముసిలి, ధోని వెంకన్న, జామి అప్పలరాజు, మధు, సూరి, శంకర్ పాల్గొన్నారు.

‘రాజకీయాల్లో ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రజాశక్తి -ఎస్.రాయవరం: మండలంలో కోనవాని పాలెం గ్రామంలో కోన అప్పలరాజు ఆధ్వర్యంలో యాదవుల ముఖ్య నాయకుల అపూర్వ కలయిక నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికల బాబూరావు హాజరై మాట్లాడుతూ, రాజకీయాల్లో అన్ని కులస్తులకు ముందడుగులో ఉండి రాజకీయ ప్రవేశం చేస్తున్నారని తెలిపారు. యాదవులు కుడా జిల్లాలో రాజకీయంలో ప్రవేశించి ముందడుగులో ఉండి పట్టు సంపాదించే విధంగా ఉండాలన్నారు. ఇప్పటివరకు యాదవులకు రాజకీయంగా గౌరవం దక్క లేదని, జిల్లాలో ఎంపీ స్థానం కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు సింహాచలం, సూరిబాబు, గింజల లక్ష్మణరావు, దేవర సత్యనారాయణ, అల్లు నరసింహమూర్తి పాల్గొన్నారు.


శ్రీ కృష్ణుని విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

టిడిపి నేత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మాకవరపాలెం: మండలంలోని జెడ్. గంగవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు రుత్తల ముసిలి ఈ నెల 3న మృతి చెందారు. పెదకర్మ సందర్భంగా సర్పంచ్ దుంగల వెంకటరమణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు దుంగల నారాయణరావు, బూత్ కన్వీనర్ పైల శ్రీను, కచ్చుళ్ళ అప్పలనాయుడు, చిరంజీవి, సత్యనారాయణ, ఒబ్బలరెడ్డి బాబు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం చేస్తున్న నేతలు

పుత్తడిగైరంపేటలో కేన్సర్ వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గొలుగొండ:హోమిబాబా కేన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో మండలంలోని పుత్తడిగైరంపేట గ్రామ సర్పంచ్ పుత్తడి వెంకటరమణ ఆధ్వర్యంలో కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబా కేన్సర్ ఆసుపత్రి డాక్టర్ సంగీత, గొలుగొండ పిహెచ్‌సి డాక్టర్ కీర్తి, డాక్టర్ ధనుంజయ్, సిహెచ్ఒ బిజెవి.ప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పి ప్రియాంక, హెల్త్ అసిస్టెంట్ ఎం.సోమేష్, ఏఎన్ఎం టి.సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పంపిణీ చేస్తున్న ఆర్‌డిఒ జయరాం

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:పట్టణానికి చెంది వినాయక రామకృష్ణ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ 8వ వార్డు రామారావుపేటలోని శ్రీసంపత్ వినాయక ఆలయం వద్ద దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు. నర్సీపట్నం ఆర్డీవో హెచ్‌వి. జయరాం, తహశీల్దార్ అన్నాజీరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ హాజరై వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆర్‌సిఎం చర్చి వార్షికోత్సవం

ప్రజాశక్తి -కొత్తకోట:రావికమతం మండలం కొత్తకోట బాల యేసు దేవాలయ (ఆర్‌సిఎం) వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చర్చి ఫాదర్ ఎస్.అజెయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పార్ధనలు చేశారు. బాల యేసు స్వరూపాన్ని గ్రామ పుర వీధిలలో ప్రదర్శన చేశారు. శనివారం మూడవ రోజు ముగింపు సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ, జ్ఞాన పురం, మాడుగుల, పెద్ద బొడ్డేపల్లి, అడ్డురోడ్డు, చోడవరం ఆర్ సిఎం చర్చ్ ఫాదర్లు పాల్గొన్నారు. భారీ అన్న సమారాధన నిర్వహించారు.

ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

నివురుగప్పిన నిప్పల్లా చిరుద్యోగులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న చిరుద్యోగులు నివురుగప్పిన నిప్పుల్లా ఉన్నారు. అంగన్‌వాడీలు మోసపూరిత రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంతో కనిపిస్తున్నారు. నెల రోజులుగా వీరి ఆందోళన ఉవ్వెత్తున సాగుతోంది. సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులంతా తమ డిమాండ్లపై హామీని మాత్రమే పొందారు. మున్సిపల్ వర్కర్ల మేరకు ప్రభుత్వం కాస్త దిగొచ్చి వారి జీతాలను పెంచినా అంగన్‌వాడీ, సమగ్ర శిక్ష, కెజిబివి ఉద్యోగుల విషయంలో మీనమేషాలు లెక్కిస్తోంది. దీంతో వారు తీవ్ర ఆవేదనకు గురౌతూనే ఉన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం హామీ ఇచ్చినా అమలు విషయంలో ఏ ఒక్కటైనా చేసి ఉండాల్సిందని, ఏదిఏమైనా పండగ తర్వాతనైనా ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుంటామన్న రీతిలో సమగ్ర శిక్ష ఉద్యోగులు విశాఖ జిల్లాలో స్పందిస్తున్నారు. వారంతా విధుల్లోకి రెండు రోజుల క్రితం చేరారు. అంగన్‌వాడీలు ఎస్మాను ప్రయోగించినా బెదరడం లేదు. జీతం పెంచే వరకూ తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేస్తున్నారు.

మున్సిపల్ కార్మికులంతా సమ్మెలో ఉన్న ఈ కాలంలో వీధులు, వార్డులు, విశాఖ నగరం అంతా చెత్త కుప్పలతో కంపుకొట్టింది. వాస్తవానికి జివిఎంసి పబ్లిక్ హెల్త్ విభాగంలో 1200 మందికిపైగా పర్మినెంట్ సిబ్బంది ఉన్నా సరే అవుట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు రోజువారీ చేసే పనిలో భాగస్వామ్యం అవ్వలేకపోయారు. చెత్తను ఎత్తడంలో జివిఎంసి వైఫల్యం చెందింది. సుమారు 5 వేల మంది అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు జివిఎంసిలో ఉన్నారు. వారు సమ్మెలోకి దిగితే ఎలా ఉంటుందో ఇప్పుడు అర్థమైంది.

నాడు హామీలు గుప్పించి..

2019 ఎన్నికలకు ముందు జగన్ హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చారు. నాడు బీరాలు పలికి నేడు చతికిలపడ్డారు. 'చెప్పాడంటే చేస్తాడంతే' అనే మాట ఆచరణలో అమలుకు ఈ చిరుద్యోగుల విషయంలో నోచుకోలేదన్నది స్పష్టం. పాఠశాల విద్యార్థుల భవిష్యత్, ప్రజలకు అందాల్సిన సేవల విషయంలో ఆటంకం లేకుండా తాము విధుల్లోకి చేరామంటూ సమగ్ర శిక్ష ఉద్యోగులంతా విశాఖలో మీడియాతో మాట్లాడుతూ చెప్పడం చూస్తే ప్రభుత్వం చేయాల్సిన చొరవ చేయలేదన్నది వారి మాటల ద్వారా స్పష్టమవుతోంది.

అనేక తరగతుల్లో ప్రభుత్వ తీరుపై అసంతృప్తి...

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో వైసిపి సర్కారు తీరు పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మధ్యాహ్న భోజన కార్మికులు, వాలంటీర్లు, పంచాయతీ కార్మికులు.. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజానీకంతో కలగలసే చిరుద్యోగులు, స్కీం వర్కర్లు ఉమ్మడి విశాఖ జిల్లాలో వేలల్లో ఉన్నారు. వీరిలో ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

'ఉక్కు' ప్రైవేటీకరణపై కేంద్రం వెనక్కి తగ్గాలి

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రంలోని మోడీ సర్కారు వెనక్కి తగ్గాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శనివారానికి 1067వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ ఎస్ఎంఎస్ - 2 కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు యు.రామస్వామి, మరిడయ్య మాట్లాడుతూ ఉక్కు ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా మలిచేందుకు అన్ని కార్మిక సంఘాలూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లోపు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకుంటే కార్మికవర్గం తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను కార్మికులు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరని అన్నారు. సుదీర్ఘకాలంగా ఉక్కు పరిరక్షణ పోరాటం కొనసాగుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీక్షల్లో ఎస్ఎంఎస్ -2 విభాగం కార్మికులు సతీష్, జగదీష్, సన్యాసిరావు, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

భోగి మంటల్లో జిఒ 2 ప్రతులు

-కొనసాగిన అంగన్‌వాడీల నిరసనలు

నర్సీపట్నంలో మాట్లాడుతున్న లోకనాథం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా రాజకీయాలు అంటగట్టడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం విమర్శించారు. నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో 33వ రోజు సమ్మెలో భాగంగా బోగి మంటలు ఏర్పాటు చేసి అందులో షోకాజ్ నోటీసులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా లోకనాథం మాట్లాడుతూ, మరో దఫా చర్చల్లో కూడా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకుండా ప్రభుత్వం మొండి వైఖరి అవలంబి .స్తుందన్నారు. పండుగ సమయాల్లో అంగన్వాడీలు రోడ్డుపై పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి 48 రోజులు కావస్తున్నా ఎందుకు స్పందించలేదని, మహిళల పట్ల సీఎం జగన్‌కు ఉన్న గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రదాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.గోవిందరావు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.గౌరి, సిఐటియు కన్వీనర్ టి.ఈశ్వరరావు పాల్గొన్నారు.

నక్కపల్లి:సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ చేపట్టిన సమ్మె శనివారం నాటికి 33వ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహారదీక్ష శిబిరం వద్ద అంగన్వాడి వర్కర్స్ ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాడి తీరుతామని ముక్తకంఠంతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి, ప్రాజెక్టు అధ్యక్షురాలు సుబ్బలక్ష్మి, యూనియన్ నాయకులు కవిత, లక్ష్మీ రాజ్యం, మంగ లక్ష్మి, రమణమ్మ, జయ, ఆర్‌వికె లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ:సమస్యలు పరిష్కరించాలని 32 రోజులుగా ధర్నా చేస్తున్నా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చలించక పోవడం చాలా బాధాకరమని అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు తెలిపారు. మండల కేంద్రంలో శనివారం అంగన్వాడి కార్యకర్తలు, ఆయాలు బిక్షాటన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకురాలు ఉమా జానకి, రామలక్ష్మి, రాజ్యలక్ష్మి, పద్మలు మాట్లాడుతూ, మంత్రులు, నాయకులు అంగన్వాడి సిబ్బందిని తక్కువ చేస్తూ మాట్లాడటం తమ ఓట్లు వద్దనడం వారి పతనానికి నాంది అని తెలిపారు.

కోటవురట్ల:అంగన్వాడీలు చేపట్టిన దీక్ష శనివారం నాటికి 33వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులను భోగి మంటల్లో వేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పుష్ప, చిన్నమ్మి, సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

గొలుగొండ:మండల కేంద్రంలో అంగన్వాడీలు 33వ రోజు సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా భోగి మంటల్లో షోకాజ్ నోటీసులను తగులబెట్టారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ, అంగన్వాడీల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారం చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. సీఎం జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

అనకాపల్లి:అంగన్వాడీల సమ్మెపై ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మా చట్టానికి సంబంధించిన జీవో నెంబర్2ను, అంగన్వాడీలకు ఇచ్చిన షోకాజ్ నోటీసుల కాపీలను నెహ్రూ చౌక్ జంక్షన్ వద్ద అంగన్వాడీలు భోగిమంటలో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి వివి.శ్రీనివాసరావు, అంగన్వాడీ యూనియన్ అనకాపల్లి ప్రాజెక్ట్ నాయకులు కాసులమ్మ, తనుజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారానికి చొరవ చూపకుండా ఎస్మా, షోకాజ్ నోటీసులతో బెదిరింపులు పాల్పడడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు డిడి వరలక్ష్మి, యూనియన్ నాయకులు ఉమా నారాయణమ్మ, కృష్ణవేణి, లక్ష్మి పాల్గొన్నారు.

కె.కోటపాడు : అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చి ఎస్మా జిఒ కాపీలను శనివారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద భోగి మంటవేసి అందులో దగ్ధం చేశారు. కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, ప్రజా సంఘాల మండల కన్వీనర్ ఎర్ర దేవుడు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గాడి ప్రసాదు, అంగన్వాడీ నాయకులు జి కుమారి, పి భవాని, సూర్య ప్రభ తదితరులు పాల్గొన్నారు.

మునగపాక : అంగనవాడీలు 33వ రోజు ఆందోళనల్లో భాగంగా ఎస్మా చట్ట జీవో నెంబర్ 2ను, షోకాజ్ నోటీసుల కాపీలను భోగిమంటలో వేసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వి.వి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు రామలక్ష్మి, అంజలి, జయలక్ష్మి, హేమలత, సరస్వతి, తులసి లక్ష్మి, గంగాభవాని, బి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అచ్యుతాపురం : అంగన్వాడీ కార్యకర్తలను తొలగిస్తామని ప్రభుత్వం ఇచ్చిన నోటీసులను అచ్చుతాపురం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో శనివారం అంగన్వాడీ కార్యకర్తలు భోగిమంటలో వేసి దగ్ధం చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, బి.జయలక్ష్మి, వరలక్ష్మి, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సజ్జల చిత్ర పటం దగ్ధం

దేవరాపల్లి : అంగన్‌వాడీల సమ్మెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి చిత్ర పట్టాన్ని దేవరాపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీలు భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. అంగన్వాడీలు జి.వరలక్ష్మి, పద్మ, సన్యాసమ్మ, గౌరి, అమ్మాజి, గాయిత్రి మాట్లాడుతూ చర్చలు సందర్భంగా అంగన్వాడీలు వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని, పది డిమాండ్లు పరిష్కారం చేశామని, జీతాలు పెంచలేమని, అంగన్వాడీలు కావాలనే రాద్దాంతం చేస్తున్నారని సజ్జల మాట్లాడటం దారుణమన్నారు. వీరి కార్యాక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న, బిటి దొర మద్దతు తెలిపారు.

పరవాడ : మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగనవాడీ వర్కర్ల చేస్తున్న ఆందోళన 33వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకరరావు, ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడారు. యూనియన్ నాయకులు అక్కమ్మ, ఎం రమణి, సిహెచ్ దేవి, ఈశ్వరమ్మ, సత్య, ఉమా తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 33వ రోజు అంగన్వాడీల ఆందోళన కొనసాగింది. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి దేముడు నాయుడు, యూనియన్ నాయకులు సుజాత, నూకరత్నం, సావిత్రి, లక్ష్మీ, సంతోషి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలో అంగన్వాడీల రిలే దీక్షలు 33వ రోజు కొనసాగాయి. వీరి ఆందోళనకు జిల్లా సీఐటీయూ అధ్యక్షుడు ఆర్. శంకరరావు, ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర ఐద్వా అధ్యక్షులు బి. ప్రభావతి మద్దతు పలికారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు వి.వి.రమణమ్మ, ఎం. వరలక్ష్మి, డి.పుష్ప, ఎస్.జగదీశ్వరి, ఆర్. శివరామ లక్ష్మీ, వి.సుభాషిణి, ఎం.కనకమ్మ, జి. అరుణ కుమారి, ఎస్. రమణమ్మ, డి. భారతి, ఎ. రమణమ్మ, పి. సూరమ్మ, ఎన్. సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ఆనందపురంలో భోగి మంటలో జిఒ ప్రతులు దగ్ధం

బుచ్చయ్యపేట : అంగన్వాడీ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్వి నాయుడు అన్నారు. గత 33 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ఆది వరలక్ష్మి, ఏలిశెట్టి అమ్మాజీ, అద్దిపల్లి లక్ష్మి, జరత వెంకటలక్ష్మి, గొట్టివాడ చిలకమ్మ, జగదాంబ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేటలో..

విశాఖ కలెక్టరేట్ : సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మొండి వైఖరిని నిరసిస్తూ, వేతనాలు పెంచే వరకూ సమ్మె చేస్తామని హెచ్చరిస్తూ శనివారం జివిఎంసి గాంధీ విగ్రహం సమీపాన దీక్షా శిబిరం వద్ద భోగి మంటలు వేసి అందులో జిఒ నెంబర్ 2 (ఎస్మా చట్టం) ప్రతులను అంగన్‌వాడీలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ విశాఖ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.మణి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల అవమానకరమైన పద్ధతుల్లో వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నిన్న విజయవాడలో జరిగిన చర్చలు తీవ్ర నిరాశపరిచాయని తెలిపారు. వేతనం పెంచేది లేదని ఖరాఖండిగా చెప్పి, అదే సమయంలో ఉద్యోగాలు తీసేస్తామని ఇస్తున్న నోటీసులతో అంగన్‌వాడీలు భయపడరని తెలుసుకోవాలన్నారు. పండగ మూడు రోజులూ నిరసనలు కొనసాగుతాయన్నారు. 17 నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, నాయకులు వై.రాజు, జి.అప్పలరాజు, పి.వెంకటరెడ్డి, శివ, ఎఐటియుసి నాయకులు పడాల రమణ, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఎ.నూకరత్నం, ఎం.వెంకటలక్ష్మి, కృప, విజయ, పద్మ, రాధ, ఈశ్వరమ్మ, నాగేశ్వరి, విజయలక్ష్మి, శ్యామలాదేవి, రామలక్ష్మి పాల్గొన్నారు.

ఆనందపురం : అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా ఆనందపురం కూడలి వద్ద ధర్నా చేపట్టారు. ఈ శిబిరాన్ని మధురవాడ సిఐటియు నాయకులు అప్పలరాజు, డివైఎఫ్ఐ నాయకులు శ్రీనివాస్‌వర్మ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భోగిమంట వేసి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్.మూర్తి, రవ్వ నర్సింగరావు, ఐద్వా నాయకులు కె.నాగరాణి, ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) భీమిలి ప్రాజెక్ట్ గౌరవాధ్యక్షులు కె.వెంకటలక్ష్మి, జిల్లా కోశాధికారి కె.పద్మావతి, భీమిలి ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీదేవి, కొవ్వాడ లక్ష్మి పాల్గొన్నారు.

పెందుర్తి : స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 8వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి భవాని మాట్లాడుతూ, ప్రభుత్వం మొండవైఖరి విడనాడకపోతే తాము కూడా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. పండగ దినాలు కూడా ఇక్కడే జరుపుకుంటామని స్పష్టంచేశారు. జగన్మోహన్‌రెడ్డి తమ బాధను అర్థం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బృందావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, చిన్నమ్ములు, జానకి, ధనలక్ష్మి, గౌతమి తదితరులు పాల్గొన్నారు.